17వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,22 జనవరి 2024

రైతులకు అగ్రస్థానం కల్పించిన ప్రభుత్వం

ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు

కైకలూరు, మేజర్న్యూస్: రైతుల కోసం ప్రభుత్వం అగ్రస్థానం కల్పించి రైతు భరోసా, ఆర్బికేలు, ఇన్పుట్ సబ్సిడీలు, ఉచిత కరెంట్ అందించి ప్రతి రైతుకు ఆసరాగా నిలుస్తు సేవలు అందిస్తున్న ఘనత ప్రియతమ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి దని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావుపేర్కొన్నారు.ఈరోజుకైకలూరు మండలం వేమవర ప్పాడులో 21.60 లక్షల నిధులతో నూతనంగా నిర్మితమైన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవన ప్రారంభోత్సవమునకు కెడిసిసి చైర్మన్ శ్రీమతి తాతినేని పద్మావతితో కలసిపాల్గొని రిబ్బన్కట్చేసిప్రారంభించి, శిలాఫలక మును ఆవిష్కరించారు.నియోజకవర్గంలో ఉన్నా ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రతి రైతును ఆదుకుంటున్న జగన్ ని మీరందరు ఆశీర్వదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, మండల పార్టీఅధ్యక్షులు భట్రాజుశివాజీ, సర్పంచ్ నున్న రాంబాబు, పిఎసిఎస్ అధ్యక్షులుబోడావుల శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ జాజుల రాజు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు ఉన్న గౌరవం
సర్పంచులకు కూడా లేదు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం
మాజీ మంత్రి, టిడిపి నేత పితాని ధ్వజం

పెనుగొండ, మేజర్న్యూస్: వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి టీడీపీ పాలిటీ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. ఆదివారం సాయంత్రం పెనుగొండ మండలం సిద్ధాంతం ఎస్సీ కమిట్ హాల్లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ చింతపల్లి గనిరాజుతో పాటు 20 మంది సభ్యులు టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి చేస్తామని శిలాఫలకాలు వేసి ఆశ చూశారే తప్ప ఆచరణలో శూన్యమని మండిపడ్డారు. గ్రామాల్లో తాగునీటి సమస్య రోడ్లు డ్రైనేజీ సమస్యలు పరిష్కరించని నేతలు మీరేం నాయకులు అంటూ మండిపడ్డారు భవిష్యత్తులో తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని హామీఇచ్చారు.మాజీమంత్రి ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథ రాజు రెండుకోట్ల7లక్షల రూపాయలతో శిలాఫలకం వేసారే తప్ప పనులు చేయలేకపోయారని ఆక్షేపించారు ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి సత్యనారాయణ(చిన్ని) సర్పంచ్ చింతపల్లి గనిరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వెన్నపు వెంకటేశ్వరరావు యూనిట్ ఇన్చార్జి కట్టా శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ చింతపల్లి జేమ్స్, మండల పార్టీ అధ్యక్షులు పెరిచేటి బాబు రాజేంద్రప్రసాద్ మండల సెక్రెటరీ గుత్తుల లోకేష్ ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మన్నే రమేష్ జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధాంతం సర్పంచ్ చింతపల్లి గనిరాజు..వైసిపి ప్రభుత్వం హయాంలో వాలంటీర్లకు ఇచ్చిన గౌరవం కూడా సర్పంచులు లేని దుస్థితి ఏర్పడిందని సిద్ధాంతం గ్రామ సర్పంచ్ చింతపల్లి గని రాజు అన్నారు ఆదివారం సాయంత్రం వైసీపీ పార్టీకి రాజీనామా చేసి మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామాల్లో సర్పంచులు ఉత్సవ విగ్రహాల ఉన్నారని పంచాయితీ నిధులు మళ్లించే ప్రభుత్వ పథకాలకు వాడుకున్నారని అన్నారు.

'ఏలూరు' పరిధిలో
ఏడు సీట్లు గెలుస్తాం

-ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌ని 2లక్షల మెజార్టీతో గెలిపిద్దాం
-జిల్లా వైసీపీ విస్తృత సమావేశంలో ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు -ఎంపీ,నియోజకవర్గ ఇన్చార్జులు

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరులోని క్రాంతి కళ్యాణ మండపంలో ఆదివారం ఏలూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను 90 శాతం నెరవేర్చామన్నారు.చంద్రబాబు పాలనలో అంతా దోచుకోవటమే జరిగింది.గత ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చిన దాఖలాలు లేవు.ఎంతమంది పవన్ కళ్యాణ్ నులు చంద్రబాబులు వచ్చినా జగన్మోహన్ రెడ్డిని ఏమి చేయలేరు అన్నారు. ఎంపీ కోటగిరి శ్రీధర్ మీ అందరూ నాకు ఓటేసినందుకు గర్వపడేలా పాలన అందించాను ఏలూరు జిల్లా ప్రజలకు సేవ చేసుకుంటూ మీ గుండెల్లో పదిలంగా ఉంటా అన్నారు. ప్రస్తుత ఎంపి అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్‌కు రెండు లక్షల మెజారిటీ రావాలని ఎంపి అన్నారు.మంత్రి కారుమూరి నాగేశ్వరావు మాట్లాడుతూ ఈరోజు 12.01 నిమిషాలకు నా కొడుకు సునీల్‌ను ఏలూరు జిల్లాకు అప్పగిస్తున్నాను జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని ఆధ్వర్యంలో ఏడు నియోజకవర్గాల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తారని, ఏలూరు పార్లమెంట్ బాధ్యతలు నా తనయుడు సునీల్‌కు ఇచ్చినందుకు జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నరు.ఉంగుటూరు ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని చేతల్లో చూపిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఏలూరు పార్లమెంటు బీసీ సామాజిక వర్గానికి కేటాయించిన సీఎం జగన్మోహన్ రెడ్డి ధన్యవాదాలు ఏలూరు పార్లమెంట్ మొత్తం క్లీన్ స్వీప్ చేసి సీఎం జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ టీం రెడీగా ఉంది ఏడుకు.ఏడు కొట్టబోతున్నాం.గతంలో కారుమూరి అన్నను నిరాశ పరిచాయి ఇప్పుడు.కారుమూరి కొడుకు వచ్చాడని చెప్పండి అన్నారు. ఏలూరు పార్లమెంట్ నూతన ఇన్ఛార్జ్ కారుమూరి సునీల్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి చెబితే చాలు మన గెలుపు ఖాయం అన్నారు. మా నాన్న రాజకీయ ప్రస్థానం ఏలూరు నుంచి మొదలైంది.నా రాజకీయ ప్రస్థానం కూడా ఇక్కడ నుండి ప్రారంభం కావడం సంతోషంగా ఉంది మీ అందరిలో ఒక్కడిగా ఉంటూ మీ సమస్యలు పరిష్కరిస్తాను.అందరినీ కలుస్తాను.అందరికీ అందుబాటులో ఉంటాను అందరిని కలుపుకొని ముందుకు వెళతాను అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ చైర్పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్ ఏలూరు జిల్లాలోని శాసనసభ సభ్యులు దూలం నాగేశ్వరరావు,మేకా ప్రతాప్ వెంకట అప్పారావు, తెల్లం బాలరాజు.ఏలూరు పార్లమెంట్ నూతన ఇన్ ఛార్జ్ పోలవరం నియోజిక వర్గ సమన్వయ కర్త రాజ్యలక్ష్మి,చింతలపూడి నియోజికవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు,ఎమ్మెల్సీలు కవురు శ్రీనివాస్, జయమంగళ వెంకటరమణ, ఈడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు విజయవాడకు
అంగన్‌వాడీలకు అనుమతి లేదు

ఏలూరు,మేజర్న్యూస్: 22వ తేది సోమవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఇంటి ముట్టడికి అంగన్వాడీ కార్యకర్తలు ఇచ్చిన పిలుపునకు విజయవాడ పోలీస్‌వారి అనుమతులు లేవని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతిఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఏలూరు జిల్లా నుండి అంగన్వాడీ కార్యకర్తలు విజయవాడకి వెళ్ళ వద్దు అని, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీస్ వారు తీసుకుంటున్న చర్యలను ఎవ్వరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం తీసుకొనే చర్యలకు అంగన్వాడీ కార్యకర్తలుబాధ్యులు అనిఎస్పీడి.మేరీ ప్రశాంతి హెచ్చరించారు.

శ్రీరామ జపయజ్ఞంలో కొత్తపల్లి,కొవ్వలి

నరసాపురం,మేజర్న్యూస్ :అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా నర్సాపురంలో వేంచేసి ఉన్న శ్రీ జగన్నాథ స్వామి ఆలయ ప్రాంగణంలో గత నెలరోజులుగా శ్రీరామజపయజ్ఞం పూర్ణహుతి నిర్వహిస్తున్నారు.ఆదివారంజరిగిన కార్యక్ర మంలో మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బా రాయుడు,కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, తెలుగు దేశం పార్టీ యువనాయకులు కొవ్వలి యతి రాజారామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. వేదపండితులువీరికిప్రత్యేకఆహ్వానంపలికారు. ఈసందర్భంగాజరిగినకార్యక్రమంలో కొత్తపల్లి అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అగ్నికి బాధిత కుటుంబానికి అండగా బొలిశెట్టి..

ప్రత్తిపాడులో
పలువురు జనసేనలో చేరిక

పెంటపాడు,మేజర్న్యూస్ : తాడేపల్లిగూడెం నియోజకవర్గంపెంటపాడుమండలం ప్రత్తి పాడు గ్రామం బిసి సామాజికవర్గం నుంచి జగత్‌సోమశేఖర్(పండు)ఆధ్వర్యంలో జనసేన సిద్ధాంతాలకి ఆకర్షితులై, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ , బొలిశెట్టి శ్రీనివాస్ నాయకత్వంపై నమ్మకంతో శ్రీనివాస్ చేతుల మీదగా 50 మందికిపైగా జనసేనలో చేరారు. అనంతరంతాడేపల్లిగూడెంమండలం ప్రత్తి పాడు గ్రామం కాలవగట్టు శివారులో ఒక తాటాకు ఇల్లు పూర్తిగాఅగ్నికిఆహుతి అయిం దనీ ఈ విషయం తెలుసుకున్న తాడేపల్లి గూడెం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని ఆబాధితుడి వివరాలు తెలుసుకుని వెంటనే ఆకుటుంబానికి10 వేల రూపాయలు, రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు బొలిశెట్టి శ్రీనివాస్అందజేశారు.ఈ కార్యక్ర మంలో తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు వర్తనపల్లికాశీ,పెంటపాడుమండలం అధ్యక్షులు పుల్లా బాబితాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు చెరుకూరి జగత్ సోమా శేఖర్ (పండు), అత్తిలిబాబి,జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

పోలవరం,మేజర్న్యూస్ : పోలవరం ఆంధ్రజ్యోతి విలేఖరి జయవరపు ఆదిశేషు అమ్మమ్మ ఇటీవల అనారోగ్యంతోమృతి చెందిన శతాధిక వృద్ధురాలు పసుపులేటి వరహాలమ్మ (105) జ్ఞాపకార్థం ఆదివారం స్థానిక మహాత్మాగాంధీస్మారకవృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో వృద్ధులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.ఈ కార్య క్రమంలో కుటుంబ సభ్యులు జయవరపు రామాయమ్మ, శివరామకృష్ణ శివ జ్యోతి, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ పాలెంలో గ్రామోత్సవం

నర్సాపురంరూరల్,మేజర్న్యూస్: మండలంలోని యర్రంశెట్టివారి పాలెంలో అయోధ్య రామాలయంలో రాములవారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో కమిటీ వారు రాముల వారి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవము నిర్వహించారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో గ్రామసర్పంచ్ యర్రం శెట్టినాగ ముత్యమాంబ,బాబులు, నాగేశ్వరరావు, కోనప్ప రెడ్డి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ముగింపు

నర్సాపురం రూరల్,మేజర్న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలు మండలంలోశనివారం లింగనబోయినచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమము నకు రాష్ట్ర మత్స్యకార సొసైటీ చైర్మన్ తిరుమాని నాగరాజు, మండల పరిషత్ అధ్యక్షులు మైలాబత్తుల సోని, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు బొక్కా రాధాకృష్ణ, గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు పాల్గొని మండల స్థాయి నందు ఐదు క్రీడా విభాగాలు నందు గెలుపొందిన వారికి క్రీడా సామాగ్రి అందజేశారు.పురుషుల విభాగంలోక్రికెట్ వేములదేవి తూర్పు, వాలీబాల్ వేములదీవితూర్పు,కబాడీ సితారాంపురం సౌత్,కోకో చామ కూరి పాలెం,బ్యాట్మెంటన్లక్ష్మనేశ్వరం1సచివాలయాలుస్త్రీల విభాగంలో క్రికెట్ వేముల తూర్పుతాళ్ళు2,వాలీబాల్ వైఎస్పాలెం,కబాడీ పీఎం లంక,కోకో వైయస్ పాలెం,బ్యాడ్మింటన్ చామకూరిపాలెం సచివాలయా ల విజేతలుగా నిలిచినట్లు ఎంపీడీవో వి కే వీరభద్ర రావు తెలిపారు.

సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా కృషి

-గుణ్ణంపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప అవగాహన
-కేంద్ర సాంస్కృతిక శాఖ జాయింట్ సెక్రటరీ నండూరి ఉమా

ద్వారకతిరుమల,మేజర్న్యూస్ : కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్నవివిధ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేయాలని, ఇందు కోసం అధికారులు సమన్వయంతో ప్రత్యేక ప్రణాళికతో కృషి చేయాలనికేంద్రప్రభుత్వ సాంస్కృతిక శాఖ జాయింట్ సెక్రటరీ, ఈ యాత్ర పర్యవేక్షకురాలు నండూరి ఉమా కోరారు. ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి జిల్లా పరిషత్ఉన్నతపాఠశాలలో ఆదివారం గ్రామ సర్పంచ్ తానిగడప సుజాత ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్రపైఅవగాహన కార్యక్ర మం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ జాయింట్ సెక్రటరీ నండూరి ఉమా మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకుమరింత అవగాహన కల్పించడం, ఇంకా లబ్ధిపొందని వారిని గుర్తించి వారికి సం క్షేమ పథకాలు అందేలా కృషి చేయడం ఈ సంకల్ప యాత్ర ప్రదాన ఉద్దేశమన్నారు. మేరీ జుభానీ – మేరీ కహానీ లబ్ధిదారులు తాము ప్రభుత్వం ద్వారా పొందుతున్న వివిధ పథకాల ప్రయోజన వివరాలు తెలియజేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యాలు, స్కిట్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ప్రభుత్వం అమలు అన్ని పథకాలు వివరాల పై ప్లెక్సీ స్టాండ్‌లతో ప్రదర్శించ బడ్డాయి. ఈ కార్యక్రమంలో యంపిపి బి.మోహిని వెంకన్నబాబు, అసిస్టెంట్ ట్రైనీకలెక్టర్టి. శ్రీపూజ, జడ్పీ సీఈవోకె.సుబ్బారావు,డి పివోటి.విశ్వనాథ శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ, పశు సంవర్ధక శాఖ జేడీ నెహ్రూ బాబు,డ్వామా పిడి ఏ.రాము,డి యం హెచ్ వో శర్మిష్ట,డి సిసిబి డైరెక్టర్ జంగా వెంకటకృష్ణ రెడ్డి,పెద్ద సంఖ్యలో ప్రజలు,గ్రామ, మండల,జిల్లాస్థాయిఅధికారులందరూ హాజరయ్యారు.

పశు బీమా పథకాన్ని
సద్వినియోగం చేసుకోవాలి

టి.నరసాపురం,మేజర్న్యూస్: పశుపోషకులు వైఎస్ ఆర్ పశుబీమా పథకాన్ని వినియోగిం చుకోవాలని టి.నరసాపురం మండల పశు వైద్యాధికారి డాక్టర్ కె కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక పశు వైద్యశాల వద్ద జరిగినవిలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, సన్నకారు రైతులు పాడి పశువులు, గొర్రెలు, మేకల పెంపకం ద్వారా జీవనోపాధి సాగిస్తున్నారని ఆయన తెలిపారు. పాడి పశువులు, గొర్రెలు, మేకలు ప్రమాదవశాత్తు మరణిస్తే పశుపోషకులు ఆర్థికంగా నిలదొక్కు కొనేందుకు ప్రభుత్వం వైఎస్ ఆర్ పశు బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు.మరిన్ని వివరాలకు రైతు భరోసా కేంద్రాలు,మండల పశు వైద్యశాలలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

చంపుతామని బెదిరించిన ఇదరిపై కేసు

టి.నరసాపురం,మేజర్న్యూస్:అక్రమంగా నిమ్మ తోటలోకి ప్రవేశించి చెట్లు నరుకుతూ అడ్డుకున్న వ్యక్తిని చంపుతామని బెదిరించిన ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐబి సురేంద్ర కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం టి నరసాపురం గ్రామానికి చెందిన పలివెల నాగలక్ష్మికి గ్రామ శివార్లలో నిమ్మతోట వుంది.ఆ నిమ్మ తోటలోకి ఈ నెల 17వ తేదీన తెలంగాణ రాష్ట్రం అశ్వారావుపేట మండలం తిరుమల కుంట గ్రామానికి చెందిన పలివెల వెంకటేశ్వరరావు, దమ్మపేట మండలం ముష్టి బండ గ్రామానికి చెందిన మిద్దే సీతమ్మ కొందరు వ్యక్తులతో కలిసి నాగలక్ష్మి తోటలోకి ప్రవేశించి నిమ్మ చెట్లు నరుకుతున్నారు.తోటలో పనిచేస్తున్ననాగలక్ష్మిమామమంగయ్యఅడ్డుకోగా మంగయ్య ను చంపుతామని బెదిరించారు. నాగలక్ష్మి పిర్యాదుతో ఇద్దరు వ్యక్తుల పై ఆదివారం ఎస్ఐబి సురేంద్ర కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు తెలిపారు.

వాటాలు తేలక పోలీసుల గందరగోళం?

పాలకొల్లు, మేజర్న్యూస్: సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన నాలుగు రోజుల కోడిపందాలు ముగిసాయి, అయితే బరుల వద్ద ఇచ్చే మామూలు అధికారులు చేతికి రావడంతో లక్షలాది రూపాయలు ముట్టినట్టు సమాచారం, క్రింది స్థాయి ఉద్యోగులకు కొంత ముట్ట చెప్పడంతో వారికి వాటా నచ్చక తిరిగి అధికారికి వాపస్ ఇచ్చినట్లుగా తెలిసింది,

ప్రశాంతతకు కళారూపాలు దోహదపడతాయి - ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు,మేజర్న్యూస్: సమాజంలో ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొంది ప్రశాంతతో సంతోషంగా, ఆనందంగా మెలిగేందుకు చిత్రకారులు గీసేఎన్నోకళారూపాలు దోహదపడతా యని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులైన్స్‌కమ్యూనిటీ హాల్లో ఆదివారం వపా బాపుఆర్ట్స్ అకాడమీ, లైన్స్ కమ్యూనిటీ హాల్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన చిత్రకళా ప్రదర్శన, స్పాట్ పెయింటింగ్ ప్రభా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎమ్మెల్యే రామా నాయుడు మాట్లాడుతూ చిత్ర కళాకారులు ఎంతో శ్రమతో కష్టంతో గీసే ఎన్నోచిత్రాలు ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు సానుకూల ఆలోచనలకు అద్దం పడుతుంటాయన్నారు.తనకు చిత్ర కళాకారులు అంటే ఎంతో అభిమానం అని, తాను ఏ కార్యక్రమం తలపెట్టిన భాగస్వాములు అవుతుంటారని కొనియా డారు. ప్రతి ఏటా వ్యయ ప్రయాసలతో వపా బాపు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిత్రకళా ప్రదర్శనలు ఏర్పాటుచేయడంఅభినందనీయంఅంటూ నిర్వాహక ులను కొనియాడారు.ఈసందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే రామానాయుడుసత్కరించిజ్ఞాపిక అందజే శారు.అభినందనీయంఅంటూ నిర్వాహకులను కొనియాడారు.ఈసందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే రామానాయుడు సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

మానవ సేవే మాధవ సేవ

చింతలపూడి,మేజర్ న్యూస్:ఆపదలో ఉన్న ప్రతీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది-చింతలపూడి నియోజకవర్గ టీడిపి నాయకులు ఈరోజు చింతలపూడి లోని నాగిరెడ్డిగూడెంలో వికలాంగుడైన భూక్యా బాలు కి బొప్పన రాదమ్మ ఆర్థిక సహాయంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 3 చక్రాల ట్రై సైకిల్ అందించటం జరిగిందని ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ తెలియజేశారు. ఏపీలో వికలాంగులను జగన్ రెడ్డి ప్రభుత్వం అసలు పట్టించుకోవట్లేదని, టీడిపి ప్రభుత్వ హయాంలో వికలాంగులకు మోటార్ సైకిళ్లు కూడా అందించే వారమని, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం వికలాంగుల సమస్యలను గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు పల్లి శ్రీను, మహిళా నాయకురాలు యాళ్ల లీలా ప్రశాంతి,జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి పిల్లల శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు మురళి,లింగపాలెం మండల మహిళా కార్యదర్శి మాకే సంగీత, నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము తిరుపతిరావు, బీసీ నాయకులు చక్రారపు మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతకు చింతమనేని పరామర్శ

లింగపాలెం,మేజర్న్యూస్ : టిడిపి నేత నాదెండ్ల సాంబశివరావుని పరామర్శించిన దెందులూరు మాజీ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ధర్మాజీగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ అధ్యక్షులు పాతూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాలు ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న నాదేండ్ల సాంబశివరావుని వారి నివాసంలో పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి పిల్లల శ్రీనివాస్ యాదవ్, చింతలపూడి నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులుపల్లిశ్రీను,నిమ్మగడ్డ వాసు,ఉప్పలపాటి వెంకటేశ్వరావు,ఉప్పలపాటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

రైతు శాస్త్రవేత్త కోర్సు అద్భుతం

- జిల్లాలో బంగ్లాదేశ్ బృందం రెండవ రోజు పర్యటన

ఉంగుటూరు,మేజర్ న్యూస్ :పంట పండించే వారి సంఖ్య తగ్గుతూ తినే వారి సంఖ్య పెరుగుతున్న నేటి రోజుల్లో రైతు సాధికార సంస్థ రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు శాస్త్రవేత్త కోర్సు ప్రపంచానికి ఆదర్శమని బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం ప్రశంసించింది. ఒక వైపు ప్రకృతి వ్యవసాయం చేస్తూ కోర్సు చేయడం నిజంగా అభినందించదగ్గ విషయం అని కొనియాడారు.రాష్ట్రంలో మూడవ రోజు పర్యటనలో భాగంగా ఆదివారం బృంద సభ్యులు ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం లోని వెంకట రామన్నగూడెం, పెద్ద వెల్లమిల్లి, నాచుగుంట గ్రామాలలోని వేర్వేరు రైతుల ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా పెద్ద వెల్లమిల్లి గ్రామంలోని రాజేంద్ర ప్రసాద్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో రైతు శాస్త్రవేత్తలు, మెంటార్ లతో బృంద సభ్యులు సమావేశమయ్యారు. రైతు శాస్త్రవేత్తలను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయంలో డిగ్రీ కలిగిన వ్యవసాయ నిపుణులు ఒకవైపు ప్రకృతి వ్యవసాయం చేస్తూనే రైతులకు సలహాలు సూచనలు అందిస్తూ ఏటీఎం ఏ గ్రేడ్, 5 అంతస్థుల నమూనా సమీకృత మోడల్ తదితర ఆదర్శనీయ వ్యవసాయ క్షేత్రాలను తీర్చిదిద్దుతున్నారని రైతు శాస్త్రవేత్తలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మాదేశంలో చేస్తున్న ప్రకృతి వ్యవసాయ తీరుతో పోల్చితే మీరు చేస్తున్న తీరు ఎంతో బాగుందని, మీ ఆతిథ్యం కూడా మాకు చాలా బాగా నచ్చిందని అన్నారు. రైతు శాస్త్రవేత్తల్లో మహిళలు కూడా అధిక సంఖ్యలో ఉండటం వ్యవసాయంలో మహిళల ప్రోత్సాహానికి అద్దం పడుతోందని అన్నారు.అనంతరం నాచుగుంట గ్రామంలోని జీ వెంకట రత్నాజి వ్యవసాయ క్షేత్ర పరిధిలోని 70 ఎకరాల కాంపాక్ట్ బ్లాక్ ను సందర్శించారు. అక్కడ రైతు పండిస్తున్న విధానాలతో పాటు, మార్కెటింగ్ సౌకర్యాలను అడిగి తెలుసుకొన్నారు.అనంతరం విజయవాడ తిరిగి వెళ్తూ మార్గమధ్యంలో ఆర్గానిక్ స్టోర్ ను సందర్శించారు.ఈ పర్యటనలో రైతు సాధికార సంస్థ థిమాటిక్ లీడ్‌కు అరుణ, శ్రీరాము ఏలూరి సురేష్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తాతా రావు, అదనపు డీపిఎం వలి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రదానం

కొయ్యలగూడెం,మేజర్ న్యూస్: కొయ్యలగూడెం మండలం నందు అడుదాం ఆంధ్ర మండల స్థాయి ఆటల పోటీలు ముగింపు కార్యక్రమంలో భాగంగా మండలస్థాయిలో గెలుపొందిన క్రీడా కారులకు క్రీడా సామగ్రి (కిట్స్) క్రికెట్,వాలిబాల్, కోకో,టెన్నికాయాడ్, బ్యాట్మింటన్ ,క్రీడా సామగ్రి క్రీడా కారులకు పంపిణీ చేయుట జరిగింది.ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అధ్యక్షులు గంజిమాల రామారావు,జడ్పీటీసీ సభ్యులు దాసరి లక్ష్మి,ఫుడ్ కమీషన్ మెంబెర్ గంజిమాల దేవి,ఎంపీటీసీ సభ్యులు ఘంటా శ్రీనివాసు,సొసైటీ అధ్యక్షులు మంతెన సోమరాజు, మండల పార్టీ ప్రెసిడెంట్ గొట్టాడి నాగేశ్వరరావు, ఎంపీపీ మట్టా సత్తిపండు,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుర్గా ప్రసాద్,పలువురు క్రీడాకారులు హాజరు కాగా వారి చేతుల మీదుగా మండల స్థాయి నందు గెలుపొందిన క్రీడా కారులకు ఆటల సామాగ్రి అందచేయుట జరిగినదని ఎంపీడీఓ ఆర్.బేబి శ్రీలక్ష్మితెలియపర్చారు.

ఆగిరిపల్లిలో జయహో బిసి కార్యక్రమం

ఆగిరిపల్లి,మేజర్న్యూస్: మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో ఆదివారం జయహో బిసి కార్యక్రమంలో భాగంగామాజీ శాసనసభ్యులు, నూజివీడు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోపాదయాత్ర నిర్వహించి,అనంతరం పొన్నం కళ్యాణమండపంలో స్వర్గీయ నందమూరి తారకరామా రావు, జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి, అనంతరం జయహో బిసి కార్యక్రమం లోపాల్గొన్నారు.నూజివీడునియోజ కవర్గం,ఆగిరిపల్లి మండల కేంద్రంలో జయహో బిసి కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలికులు రమేష్ మరియు బీసీ నాయకులు పాల్గొన కార్యక్రమంలో ముద్దరబోయిన మాట్లాడుతూ సీఎం జగన్ రెడ్డి బీసీల ద్రోహి అని, బీసీలను రాజకీయంగా పైకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబులదేనని, బీసీ కులాలకు జగన్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని.స్థానిక సంస్థల ఎన్నికల్లో 25 ఏళ్లుగా 34శాతం బీసీలకున్న రిజర్వేషన్లను జగన్ అధికారంలోకి వచ్చాక 10శాతం కోత విధించారని, వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీ నాయకులపై దాడులు సైతం జరిగాయని అన్నికులాలు, వర్గాలకు సమ న్యాయం చేసిన ఘనత టీడీపీకి దక్కుతుందని, కక్షపూరిత రాజకీయాలతో బీసీలకు తీరని అన్యాయం జరుగుతోందని,పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు రక్షణచట్టం అమలులోకి తీసుకురానున్నట్లుతెలిపారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు మల్లవల్లి కోటేశ్వరరావు ,జిల్లా మాజీ తెలుగు రైతు అధ్యక్షులు చిట్టినేని శివరామకృష్ణ ,జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొండా మంగయ్య , పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ చక్రవర్తి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మరిదు శివరామకృష్ణ, ఆగిరిపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు పామర్తి నరసయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు గొళ్ళ రాజు మండల క్లస్టర్ ఇంచార్జ్ జన్యవుల రాజశేఖర్,నక్కనబోయిన సాంబశివరావు ఆగిరిపల్లి సర్పంచ్ విక్టర్ బాబు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు నూతలపాటి నాగభూషణం, నాలుగు మండలాల, పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు మరియు బీసీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రామనామ సంకీర్తనలతో ఆబాల గోపాలం

కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ : అయోధ్యలో బాల రాముని విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట వేళ గ్రామాలు ఆబాలగోపాలంతో రామ నామ కీర్తనలు అలరారుతున్నాయి. జైశ్రీరామ్ అంటూ ఇంటింటికి తిరుగుతూ కొయ్యలగూడెంలోని పలు వీధులలో ఇంటింటికి కాషాయ పతాకాలను కడుతూ బాలలు ఆకట్టుకుంటున్నారు. బాలలు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమానికి పెద్దలు పరవశిస్తూ ఆశీర్వచనాలు అందజేస్తున్నారు. ఇళ్ల వద్ద దుకాణాల వద్ద 200లకు పైగా జండాలను ఏర్పాటు చేస్తున్నారు.

23న ఎబియస్ వికెలో బాలలకు ఉచిత గుండె వైద్య శిబిరం

భీమవరం,మేజర్న్యూస్:బాలలకు సంబంధించిన గుండె వ్యాధులకు ఉచిత వైద్య శిబిరంను 23వ తేదీ మంగళవారం ఉదయం మేంటేవారి తోటలోని అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రంలో నిర్వహిస్తున్నామని వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. ఆదివారం ఆయన మీడియా కొక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ వారి సహకారంతో విజయవాడ ఆంధ్రా హాస్పిటల్ కు చెందిన పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె.విక్రమ్ (ఇంటర్ వెన్షనల్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్) 15 సంవత్సరం లోపు వయసు ఉన్న పిల్లలను పరిశీలించి, 2డి ఎకో పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. వైద్యశిబిరాన్ని భీమవరం పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా ప్రభావరి అధికారి ఉమాతో జిల్లా కలెక్టర్ భేటీ

ఏలూరు,మేజర్ న్యూస్ :జిల్లా ప్రభావరి అధికారి ఉమా నండూరి ద్వారక తిరుమల మండలం గున్నంపల్లి గ్రామంలో మధ్యాహ్నం నుంచి నిర్వహించే భారత వికాస్ సంకల్ప యాత్ర పాల్గొని అనంతరం ఏలూరు పోలీస్ గెస్ట్ హౌస్ చేరిన ఉమా నండూరిని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.జిల్లాలో భారత వికాస్ సంకల్ప యాత్ర కార్యక్రమం అమలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సుబ్బారావు ఉన్నారు.

ఘనంగా లెనిన్ వర్ధంతి

ఏలూరు,మేజర్ న్యూస్ :సోవియట్ రష్యాలో విప్లవాన్ని జయప్రదం చేసి కమ్యూనిస్టు రాజ్యాన్ని స్థాపించడంలో ముఖ్యపాత్ర వహించిన లెనిన్ శత వర్ధంతి కార్యక్రమం ఆదివారం పవర్ పేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి కిషోర్ అధ్యక్షత వహించగా సీనియర్ నాయకులు కంది విశ్వనాథం, పిచ్చుక ఆదిశేషులు లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న మిగిలిన సభ్యులు చిత్రపటం ముందు పూలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ అణగారిన ప్రజల విముక్తి కోసం, సమసమాజ స్థాపన కోసం లెనిన్ చేసిన కృషిని ఆయన కొనియాడారు. కారల్ మార్క్స్ రూపొందించిన సిద్ధాంతాన్ని ఆచరణలో ప్రవేశపెట్టి 1917లో సోవియట్ రష్యాలో విప్లవాన్ని సాధించడంలో లెనిన్ ముఖ్యపాత్ర వహించాడని అన్నారు.ఆయన మరణించి 100 సంవత్సరాలు అవుతున్న ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటి సమాజ మార్పు కోసం, సమ సమాజ స్థాపన కోసం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.శ్యామల రాణి, ఏలూరు సిటీ నాయకులు వి.సాయిబాబు, బి. జగన్నాధ రావు, కనకారావు, కోటేశ్వరరావు, విద్యార్థి సంఘ నాయకులు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి వర్కర్స్,ఆయాల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు మేజర్ న్యూస్ :గత 41 రోజులుగా రాష్ట్రంలో ఉన్న అంగన్వాడి వర్కర్స్ ఆయాలు 106,000 మంది తమ సమస్యల పరిష్కారానికై సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను పరిష్కరించుటకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం చాలా అన్యాయమని ఏఐటియుసి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని వెంకట రామారావు పేర్కొన్నారు.ఆదివారం ఏలూరులో ఏ ఐ టి యు సి జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఏలూరు జిల్లా ఏఐటియుసి కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిహెచ్ వి రామారావు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు, ఆయాలు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని 2019 ఎన్నికల సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఏఐటియుసి ఏలూరు జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు జిల్లా ఉప ప్రధాన కార్యదర్శులు తొర్లపాటి బాబు చాట్ల పుల్లారావు ఏఐటియుసి

జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు ఏ ఐ టి యు సి ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు డి లక్ష్మణ్ మూర్తి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు ఏపీ అంగన్వాడి వర్కర్స్, ఆయాల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గంధం అంజమ్మ ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు.

సమరశీల పోరాటాలతోనే శ్రామిక రాజ్య స్థాపన

ఏలూరు మేజర్ న్యూస్ :విప్లవ సారథి లెనిన్ ను ఆదర్శంగా తీసుకుని బూర్జువ వర్గానికి వ్యతిరేకంగా శ్రమ జీవులను ఏకం చేసి విప్లవ పోరాటాలు చేయడం ద్వారానే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని ఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకులు పునరుద్ఘాటించారు. విప్లవ పోరాట యోధుడు లెనిన్‌కి ఇదే మనం అర్పించే ఘన నివాళి అని వారు స్పష్టం చేశారు.విప్లవ సారథి లెనిన్ శతవర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ, సిపిఎం పార్టీల జిల్లా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు.విశాలాంధ్ర విజ్ఞాన సమితి ముద్రణాలయం, ప్రజాశక్తి బుక్ హౌస్ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన లెనిన్ చిత్రపటం తో ఉన్న క్యాలెండర్ ను, లెనిన్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ,సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ.రవి,కమ్యూనిజం పత్రిక సంపాదకులు చలసాని వెంకట రామారావు,సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు,సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి యు. హేమ శంకర్,సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కే .వరప్రసాద్,సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి .శ్రీనివాస డాంగే, ప్రధాన కార్యదర్శి కే.బుచ్చిబాబు,జిల్లా కోశాధికారి పి .కన్నబాబు జిల్లా ఉపాధ్యక్షులు భజంత్రీ. శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సిహెచ్ వి రామారావు, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శులు టి బాబు ,సిహెచ్ పుల్లారావు,ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డి లక్ష్మణమూర్తి,సిపిఎం జిల్లా ఆర్గనైజర్ పి.ఆదిశేషు, సిపిఎం నాయకులు వైఎస్ కనకారావు, జి.కోటేశ్వరరావు, ప్రజాశక్తి బుక్ హౌస్ ఆర్గనైజర్ హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నామ జపంతో రథ యాత్ర జండాలతో ఊరేగింపు

పెనుమంట్ర, మేజర్న్యూస్ : మార్టేరు పంచగ్రామాల్లో శ్రీరామ నామ జపంతో ఆదివారం ఉదయం ప్రధాన రహదారులన్నీ శ్రీరామ రథయాత్ర జండాలతో భక్తులతో మరో అయోధ్య లాగా తలపడింది, అయోధ్యలో సోమవారం శ్రీరామ చంద్రస్వామి వారి ప్రతిష్ట సందర్భంగా ఆదివారం మార్టేరులో వెంచేస్తున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి యాత్ర విజయ క్యాటరింగ్ సర్వీస్ అధినేత కర్రీ అచ్చుత రామారెడ్డి సమక్షంలో ఘనంగా జరిగింది, మేళ తాళాలతో కోలాటంతో గొప్ప బాణసంచా కాలుచుతూ పెనుగొండ రోడ్డు కోడేరు రోడ్డు పాలకొల్లు రోడ్డు గూడెం రోడ్డు లో పూజలో ఉంచబడిన కందువా జెండా పట్టుకుని వెయ్యి మంది ప్రజలు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు, మార్టేరు ప్రధాన కూడలి లో ఊరేగింపులో భాగంగా శ్రీరాముని అతిపెద్ద కటౌట్ కు ప్రధాన దాత విజయ క్యాటరింగ్ సర్వీస్ అధినేత కర్రీ అచ్చుత రామారెడ్డి శ్రీరాముడికి పాలాభిషేకం చేసి గుడి దగ్గర డ్రా లో గెలుపొందిన 35 మంది చిన్నారులకు శ్రీరాముని జ్ఞాపకాలు అందజేశారు, ఈ సందర్భంగా అచ్చుత రామారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎంతో ఘనంగా జరపడానికి సహకరించిన కమిటీ

సభ్యులకు కు భక్తులకు దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఆలయ ప్రాంగణం నందు విష్ణు సహస్రనామ పారాయణం హనుమాన్ సాలీసా శ్రీరామనామ సంకీర్తనం తెలిపారు, అనంతరం సుమారు 1500 మంది భక్తులకు భారి అన్న సమురాధన జరిగింది, సోమవారం సాయంత్రం స్వామివారికి ఉయ్యాల సేవ దీపోత్సవం జరుగును అని ఆయన తెలిపారు.

అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలి

ఏపీయూడబ్ల్యూజే మహాసభ తీర్మానం

వీరవాసరం,మేజర్న్యూస్ : అర్హులైన వారందరికీ యాక్రిడిటేషన్ లు మంజూరు చేయాలని, అక్రిడిటేషన్ లతో సంబంధం లేకుండా అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల జీవోలో మార్పులు చేయాలని, 60 ఏళ్లు దాటిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.ఆదివారం వీరవాసరంలోని తులసి కన్వెన్షన్‌సెంటర్లో పశ్చిమగోదావరి జిల్లా మొదటి మహాసభజరిగింది.ఈ సభకు ముఖ్య అతిథులుగా, రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ఐజేయూ జాతీయ కార్యదర్శి దూ సనపూడి సోమ సుందర్ లు హాజరయ్యారు. ఇప్పటివరకు జిల్లా అధ్యక్షుడిగా కొనసాగిన రాజు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోసం ఏపీయూడబ్ల్యూజే నిరంతర పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఐవి సుబ్బారావు మాట్లాడుతూ దేశంలోని 15రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పెన్షన్ పథకం కొనసాగుతుందని, స్వచ్ఛందంగా సేవ చేస్తున్న విలేకరులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. అందరికీ ఇళ్లు స్థలాలు ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వంఇవ్వలేదని,ఈ ప్రభుత్వం కూడా అలాచేస్తే ఉద్యమం కొనసాగిస్తామన్నారు. కరోనాలో మరణించిన పాత్రికేయుల కుటుంబాలకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుని పరిహారం అందించాలన్నారు. పలు తీర్మానాలను సోమసుందర్ ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం నూతన జిల్లా అధ్యక్షులుగా సాయిబాబా, కార్యదర్శిగా వరప్రసాద్ ఇతర పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా అనుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడారు.

జెట్టి నాయకత్వంలో విజయవాడకు కార్లతో భారీ ప్రదర్శన

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాథరావు నాయకత్వంలో ఉదయం 8 గంటలకు జెట్టి గురునాథరావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి సుమారు 100 కారులతో పోలవరం ,చింతలపూడి నియోజకవర్గం ,జంగారెడ్డిగూడెం డివిజన్ నుండి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ప్రదర్శనగా చలో విజయవాడ పిసిసి రథసారథిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న వైయస్ షర్మిల ప్రమాణ స్వీకార మహోత్సవానికి పెద్ద ఎత్తున జెట్టి గురునాథరావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా జంగారెడ్డిగూడెం పాత బస్టాండ్ సెంటర్ వద్ద దివంగత నేతలు ఇందిరాగాంధీ , వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి జెట్టి గురునాథరావు ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి శ్రీనివాసరావు మద్దాల ప్రసాద్ పైడిముక్కల మురళీకృష్ణ, హీర హకీమ్, కూనపు రాజరత్నం, సంకురు బాబురావు ,పైగా పోతురాజు,నులకని నాగబాబు, జుంగ బాబ్జి,విశ్వంపల్లి సుందర్రావు, ప్రగడపాటి కాశి, వీరవల్లి సోమేశ్వరరావు,మద్దిపట్ల శ్రీను జల సీతారామయ్య కొల్లూరు సత్యనారాయణ గజ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.

లక్కవరం పిఎస్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: లక్కవరం పోలీస్ స్టేషన్ను జంగారెడ్డిగూడెం డిఎస్పి ధనుంజయుడు ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు.స్టేషన్ పరిధిలో ఉన్న కేసులు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

బాధిత కుటుంబానికి రూ.15వేలు ఆర్థిక సహాయం

మండవల్లి,మేజర్ న్యూస్ :కానుకొల్లు గ్రామానికి చెందిన పగిళ్ల నాగబాబు కుటుంబానికి కైకలూరు నియోజకవర్గం ఐలమ్మ రజక సంఘం రూ 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం గురించి తెలిసి ఐలమ్మ రజక సంఘం నాగబాబు కుటుంబాని పరామర్శించి, వారి చిన్న కుమార్తె అకాల మరణానికి చింతిస్తూ పగిళ్ల తేజస్విని ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. పెద్ద కుమార్తె చికిత్స నిమిత్తం రూ.15వేలు ఆర్థిక సహాయమును అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు ఏలూరు జిల్లా రజక సాధికారిక డైరెక్టర్ వీరవల్లి శివయ్య, ఐలమ్మ రజక సంఘం వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి నాగేశ్వరావు ,సెక్రటరీ అంతర్వేది పెద్దిరాజు, క్యాషియర్ గొలుకొండ రాము, అడ్వకేట్ కనుమూరి రమాదేవి,గొలుకోండ నాగరాజు,గుడికందుల ఏసురత్నం,ఉప్పునూతుల చిన్ని,కాటూరి దుర్గా ప్రసాద్, గొలుకోండ చంద్రశేఖర్ తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.